సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 1 జూన్ 2024
పేజీలు : 8


# కౌంటింగ్ స్ట్రాంగ్ రూం పరిశీలన

## సిసి కెమెరాల నిఘా, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం... జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్



కీసర,మేజర్‌న్యూస్‌: కీసర మండలం భోగారం గ్రామంలోని హోలీ మేరీ కళాశాలలో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్‌లైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బు ల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేం ద్రాలను పార్లమెంటు నియోజకవర్గం జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, కుషాయి గూడ ఏ.సి.పి మహేష్ గౌడ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. మిగతా 3లో

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలా పూర్ మేజర్ న్యూస్ (మే 31): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... నియోజకవర్గంలోని మండలాలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, జిహెచ్ ఎంసి, డివిజన్లలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జూన్ 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు నిర్వహించాల్సిందిగా కోరారు. ఒకటవ తేదీ సాయంత్రం 6 గంటలకు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన అమం`వీరు లకు నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాలని సబితా రెడ్డి పేర్కొన్నారు. రెండో తేదీ నాడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించచి దశాబ్ద కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకలను సాయంత్రం 6 గంటలకు మిగతా 2లో

### గ్రూప్-1 పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే31):గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. జూన్ 9 న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి విధానాలపై శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖపరమైన జిల్లా అధికారులు, రూట్ ఆఫీసర్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను ఎలాంటి తప్పిదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను 13 కేంద్రాల్లో 5468 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ లో 7, తాండూర్ లో 4, పరిగిలో 2 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని మౌలిక వసతులతో పాటు ఫర్నిచర్, త్రాగు నీరు, నిరంతర విద్యుత్తు, ఫ్యాన్ లు, టాయిలెట్ లు వుండేలా జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసరమైన మందులతో పాటు వైద్య సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని కలెక్టర్ అధికారులకు సూచించారు. టిఎస్ పిఎస్సి మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి పూర్తి పోలీస్ బందోబస్తు మధ్య, ప్రోటోకాల్ ప్రకారం పరీక్ష కేంద్రాలకు తీసుకురావాలని ఆయన తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో విధులు నిర్వహించే సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అనధికార వ్యక్తులు లేకుండా పకడ్బందీ జాగ్రత్తలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, గ్రూప్-1 రీజినల్ కోఆర్డినేటర్ డా.రాజేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ లు ఉన్నారు.

### పొగాకు పరిశ్రమ జోక్యం నుండి

# పిల్లలను రక్షించాలి

★ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.టి.రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 31): పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్:టి.రఘు నాథ స్వామి అన్నారు.శుక్రవారం రోజు ఉప్పల్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి జెండా ఊపి ప్రారంభించారు. మిగతా 3లో



# త్రిబుల్ బిటి రకం విత్తనాల కేసులో మరో ఇద్దరి అరెస్ట్

- నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న 850 కిలోల త్రిబుల్ బిటి రకం విత్తనాలు, కారు, వేయింగ్ మిషన్, ఫోన్లు
- కోర్టులో హాజరుపర్చి వివరాలు వెల్లడించిన మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న త్రిబుల్ బిటి రకం పత్తి విత్తనాలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 31) మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లిలో ప్రభుత్వం నిషేదించిన త్రిబుల్ బిటి రకం పత్తి విత్తనాలు నిల్వ వుంచిన ముగ్గురిని ఈనెల 30న రిమాండ్‌కు తరలించగా పరారీలో ఉన్న మరో ఇద్దరిని శుక్రవారం అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం నిషేదించిన బిటి-3 రకం పత్తి విత్తనాల కేసులో ఇప్పటికే కొత్త బ్రాహ్మణపల్లికి చెందిన దుగ్గింపూడి మల్రెడ్డి, అల్లం మల్రెడ్డి, అల్లం వినోద్‌రెడ్డిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, ఇదే కేసులో పరారీలో ఉన్న కేశంపేట మండలం సుందరాపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి మల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, యర్రదదొడ్డివారిపల్లి గ్రామానికి చెంది షాద్‌నగర్ లక్ష్మి నర్సింహ్మ కాలనీలో నివా సముంటున్న యర్రదొడ్డి నల్లపురెడ్డి సత్యపాల్ రెడ్డి అను ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సి.ఐ తెలిపారు. ఇద్దరు నిందితుల నుండి ప్రభుత్వం నిషేదించిన 850 కిలోల త్రిబుల్ బిటి రకం పత్తి విత్తనాలు, తూకం వేసే మిషన్‌తో పాటు షిఫ్ట్ డిజైర్ కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపర్చినట్లు సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.



పోలీసులు సీజ్ చేసిన నిందితులు ఉపయోగించిన కారు

సూర్య

శనివారం
1 జూన్ 2024

# మండల పరిషత్ ఉద్యోగులకు సమయపాలన వర్తించదా..!

- ఉదయం 10-40 గంటలైనా కార్యాలయానికి చేరుకొని అధికారులు, ఉద్యోగులు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఇష్టారాజ్యంగా విధులకు వచ్చిపోతున్న ఉద్యోగులు
- వివిధ పనులపై కార్యాలయానికి వచ్చి అధికారులు, ఉద్యోగులు లేక అసహనంతో వెనుతిరిగిన ప్రజలు
- మండల పరిషత్ ఉద్యోగుల అలసత్వంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలంటున్న స్థానికులు







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 31): ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించింది. దీన్ని అలుసుగా తీసుకొని అధికారులు, ఉద్యోగులు విధులకు ఇష్టానుసారంగా హాజరవుతున్నారు. ఉదయం 10గంటలకు హాజరుకావాల్సిన ఉద్యోగులు, సిబ్బంది 10-40 గంటలు దాటినా కూడ విధులకు హాజరుకావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రెగ్యులర్ ఎంపిడిఓ ఈ మధ్యనే పదవీ విరమణ చేయగా ప్రభుత్వం ఇంచార్జ్ ఎంపిడిఓగా తలకొండపల్లి మండల ఎంపిడిఓ శ్రీకాంత్‌కు అధనపు బాధ్యతలు అప్పగించింది. శుక్రవారం కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు మధ్యాహ్నం వరకు విధులకు హాజరుకాలేకపోవడంతో కార్యాలయంలోని కుర్చీలన్ని ఖాళీగా దర్శనమిచ్చాయి. అప్పటికే పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎంపిడిఓ కార్యాలయానికి రాగా ఏ ఒక్క అధికారి లేకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. ప్రజలకు జవాబుదారితనంతో వ్యవహరించాల్సిన మండల అధికారులు, ఉద్యోగులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో సమయపాలన పాటించకుండ ఇష్టారీతిగా విధులకు హాజరవుతున్నట్లు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మండల పరిషత్ కార్యాలయం అధికారులు, సిబ్బంది తీరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు నాయకులు పేర్కొన్నారు. కాగా 10-40 గంటలైనా కార్యాలయానికి ఉద్యోగులు, సిబ్బంది రాకపోవడంతో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీకాంత్‌ను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరిన అనంతరం ఉద్యోగులు, సిబ్బంది నెంపాదిగా కార్యాలయానికి చేరుకున్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

***మొదటిపేజీ తరువాయి...*** జిల్లెల్ల గూడ సందన చెరువు అమరవీరుల స్తూపం వద్ద అమరుల కుటుం బాలు ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మూడవ తేదీ నాడు ఎక్కడి వారు అక్కడ జాతీయ జెండాను భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాలను ఆవిష్కరించి ఆయా మండలం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో దవాఖానాలు అనాధ శరణాలయాల్లో పండ్లు స్వీట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలను పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, ఉద్యమకారులు కలిసికట్టుగా చేయాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. జూన్ రెండవ తేదీ జిల్లెల గూడ చందన చెరువు కట్టపై గల అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించే కార్యక్రమానికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు సన్మానం చేస్తారని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి తో పాటు మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ మహేశ్వరం పీఏసీఎస్ డైరెక్టర్ కాడ మౌని ప్రభాకర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పట్టణంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 31 ) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ పొగాకు వల్ల నోటి సంబంధిత క్యాన్సర్లు, అల్సర్లు ఊపిరితిత్తుల క్యాన్సరు గుండె నొప్పి తో మరణాలు ,బ్రెయిన్ స్ట్రోక్ మరియు- సంతానము కలగకపోవడము చిన్నపిల్లలలో అనేక రకాల శ్వాస సంబంధ ఇబ్బందులు ఇంట్లో పొగాకు వాడడం వల్ల కలుగుతాయని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సిగరెట్ కానీ గుట్కా, పాన్ జరదా వంటిదైనా కూడా మనకు- మానవాళి మనుగడకు చాలా ప్రమాదం కలదని అన్నారు. పొగాకు సంబంధించిన ఉత్పత్తులను తప్పకుండ చిన్నపిల్లల నుంచి గర్భిణీ స్త్రీల వరకు పెద్ద వాళ్ళు ఎవరైనా కూడా వాడకపోవడము వాళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకునే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పరిషత్ నరేంద్ర సూచనలు చేశారు. వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర ,డాక్టర్ మంజుల,డాక్టర్ జయశ్రీ, హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి తిరుపతి రెడ్డి, పి హెచ్ ఎన్ లక్ష్మి, సూపర్వైజర్ నాగేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు కడతాం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 31 )ఆమనగల్లు మండలం, పట్టణంలో ఉన్న అధీకృత డీలర్లు ఫెర్టిలైజర్ సీడ్స్ పెస్టిసైడ్స్ షాపుల డీలర్లు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మల్టీ డిసిప్లినరీ టీం సభ్యులు హెచ్చరించారు. శుక్రవారం ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారినీ అరుణ కుమారి, ఎస్సై బలరాం నాయక్ , డిప్యూటీ తాహసిల్దార్ వినోద్ కుమార్ లు టీం గా ఏర్పడి వివిధ షాపులను తనిఖీ చేశారు. ఆయా షాపులలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పత్తి, వరి, మొక్కజొన్న మొదలగు విత్తనాలను వాటికి సంబంధించిన ఇన్వాయిసులను, బిల్లులను, లైసెన్సులను, ధరల పట్టిక బోర్డులను తనిఖీ చేశారు. రైతులకు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని డీలర్లను, హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మిన, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని వారు పేర్కొన్నారు. అంతకుముందు మండల వ్యవసాయ విస్తరణ అధికారిని.అరుణ కుమారి మండలంలోని. మేడిగడ్డ తండా. శంకర్ కొండ తండా. గౌరారం గ్రామాలలో. రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాల ఎంపిక లో తీసుకోవలసిన జాగ్రత్తలు. పచ్చిరొట్ట. ఎరువుల విత్తనాలు. వేసవి దిక్కులు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఏ ఈ ఓ లు. రాణి. సాయిరాం. ఆయా గ్రామాల రైతులు శంకర్. కృష్ణ. పరమేష్. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి - ప్రముఖ న్యాయవాది పండాల నరేందర్:



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 31) : జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది పండాల నరేందర్ అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ను శుక్రవారం విశ్రాంత న్యాయమూర్తి జయసింహరావు అధ్యక్షతన న్యాయవాది పండాల నరేందర్ సభ్యులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాది పండాల నరేందర్ మాట్లాడుతూ...జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా కేసులు కొట్టివేయడం జరుగుతుందన్నారు. ఆయా కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజికీ విలున్న పోలీస్ చెక్కు బౌన్స్ కేసులు ఇరువురి సంఖ్యతతో రాజీ కుదుర్చుకునే మీ విలువైన సమయం సంపద కాపాడుకోవాల్సిందిగా తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రోడ్డు ప్రమాద కేసులు, దాయాదుల మధ్య దాడులు, చీటింగ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, భూ తగాదాలు, వివాహ బంధం, చిన్న చిన్న చోరీలు, అక్రమ ఇసుక రవాణా, పేకాట, లాల్ డౌన్ వంటి కేసులు, ఎక్సయిజ్ కేసులు, కార్మిక విధానాలు, వైవాహిక కేసులు పరిష్కారం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పర్సనల్ యాక్సిడెంట్ 360 షీల్డ్ పాలసీని ప్రకటించిన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ తన తాజా ఉత్పత్తి, వ్యక్తులు, కుటుంబాలకు అసమానమైన రక్షణను అందించుటకు రూపొందించబడిన ఒక వ్యక్తిగత యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360 షీల్డ్‌ను ప్రకటించింది. ఈ ప్రత్యేక రక్షణ కవర్ కేవలం వ్యక్తిగత ప్రమాదాల ప్రభావం నుండే కాకుండా, ఒక ప్రమాద అనంతర షాక్‌గా ఉత్పన్నమయ్యే ప్రభావం నుండి కూడా రక్షిస్తుంది. ఈ పాలసీ భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని గణనీయ అంశాల్లో 360 డిగ్రీల రక్షణను అందించుట లక్ష్యంగా రూపొందించబడింది. ఈ ప్రత్యేక పాలసీ సంప్రదాయక ప్రమాదవశాత్తు కలిగే వైకల్యం, డెత్ కవరేజ్, అనంతర ప్రమాదాలు, సంబంధిత ఖర్చులను ప్రస్థావించడం కంటే ఎక్కువగా అందిస్తుంది.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

ఉప తహసీల్దార్ శ్రీకాంత్‌నాయక్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 31) : వర్షాకాలంలో పంటలు సాగుచేసే రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సీడ్స, పెస్టిసైడ్స షాప్ డీలర్లకు మండల ఉప తహసిల్దార్, శ్రీకాంత్‌నాయక్ సూచించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్పెషల్ టాస్కోర్స్ టీం, మండల డిప్యూటీ తాసిల్దార్, ఎస్సై, మండల వ్యవసాయ అధికారి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవ కేంద్రం, జై కిసాన్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని సీడ్స్, పెస్టిసైడ్స్ షాప్‌లలో పత్తి విత్తనాలు, మొక్కజొన్న, వరి నిల్వాలు, రైతులకు కావలసిన అన్ని విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు ఖచ్చితంగా రసీదులు తీసుకోవాలని ఏఓ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ శ్రీకాంత్‌నాయక్, మండల వ్యవసాయ అధికారి రాజు, ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణంలో అధికారుల తనిఖీలు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 31): 'గడువు ముగిసిన కంది విత్తనాల విక్రయం...పోలీస్‌స్టేషన్‌లో రైతు ఫిర్యాదు' శుక్రవారం సూర్యదినపత్రిలో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. కొడంగల్ పట్టణంలోని ఓం ట్రేడింగ్ ఫర్టిలైజర్స్ దుకాణంలో గడువు ముగిసిన కంది విత్తనాలు విక్రయించారని శంకర్ అనే రైతు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో లావణ్య ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలతో విచారణ చేపట్టారు. ఎరువుల బస్తాల లాట్ నెంబర్లు, స్టాక్ నిర్వాహణ రికారు ్డలు, సోర్స్ పర్టిఫికేట్‌లను పరిశీలించారు. తనిఖీల్లో భాగం గా దుకాణంలో గడువు ముగిసిన కంది విత్తనాలు 10 కిలోలు లభించడంతో స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాను సారం తదుపరి చర్యలు ఉంటాయని ఏడీఏ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొను గోలు సమయంలో రశీదులు తప్పని సరిగా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యాపారుల లైసెన్స్‌లు సీజ్ చేస్తామన్నారు. గ్రామాల్లో రైతుల దగ్గరికి వెళ్లి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే రైతులు, ప్రజలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచా రం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ భరత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.



# వైద్యం చేస్తున్న నకిలీ డాక్టర్...పాలీ క్లినిక్ సీజ్

- అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు
- డిఎం అండ్ హెచ్వో డాక్టర్:టి.రఘు నాథ స్వామి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,31):అర్హత లేకుండా వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చేలగాటమాడే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్:రఘునాథ స్వామి నకిలీ డాక్టర్లను హెచ్చరించారు.శుక్రవారం రోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ టీ. రఘునాథస్వామి,డిప్యూటీ జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.నారాయణరావు,వెంకట్ రెడ్డి నగర్ వైద్యాధికారిణి డాక్టర్ మంజుల శారదా నగర్ బీడీకె వైద్యఅధికారిని డాక్టర్ వైశాలి,పి శ్రీనివాస్ ,రెవెన్యూ పోలీస్ సిబ్బందితో కలసి రామంతాపూర్ ఒక ప్రైవేట్ పాలీ క్లినిక్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రామంతాపూర్ న్యూ డీమార్ట్ లైన్ హెచ్పీ గ్యాస్ ఎదురుగా శ్రీ సాయి పాలీ క్లినిక్ బోర్డు పెట్టుకొని ఏ సురేష్ అనే వ్యక్తి ఎంబీబీఎస్ అర్హత లేకుండానే డాక్టర్ గా వైద్యం చేస్తూ పాలీ క్లినిక్ నడుపుతున్నాడని వైద్య ఆరోగ్యశాఖ అధికారి రఘునాథ్ స్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీ



సాయి పాలీ క్లినిక్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తుం డగా క్లినిక్‌లో అదనంగా వైద్య పరికరాలు ఉన్నత స్థాయి స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, అనస్థీషియా ఇంజెక్షన్లు మత్తుమందు ఇంజెక్షన్లు, లి గ్నో కై న్ , డి క్లో ఫె నా క్ డిసైక్లోమైన్,ఎన్ఎస్ఏఐడి, ఇంజెక్షన్లు పిరాక్సికామ్ వంటి రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫ్లూరోక్వినోలోన్



యాంటీబయాటిక్స్, ఓఫ్లాక్సాసిన్ క్లినిక్‌లో రోగులకు వాడుతున్నాడు.అంతే కాకుండా ఎలాంటి అనుమతి లేకుండా ల్యాబ్‌ను నడుపుతున్నాడు.ఇన్ పేషంట్ కోసం బెడ్లను కూడా ఏర్పాటు చేశాడు.అతను సరైన అర్హత లేకుండా, చట్టవిరుద్ధంగా చికిత్స చేస్తున్నారని తెలిపారు.అతను వైద్య నిపుణుడిగా మెడిసిన్ అభ్యసిస్తున్నాడు.ఇది అల్లోపతి చట్టం 2010 ఉల్లంఘన ప్రకారం నేరమని డీఎంహెచ్వో అన్నారు. ప్రక్కనే ఉన్న సృజన మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ను మెడికల్ పెరిఫెరల్స్, సరైన ఫార్మసిస్ట్ లేకుండా నడిపిస్తున్నాడు.అర్హత కలిగిన వైద్యులు సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ క్లినిక్ నడుపుతున్నాడు.ఇది ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు.ఈ క్లినిక్‌లో చట్టవిరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులు లేకుండానే చిన్న శస్త్రచికిత్సలు చేస్తున్నాడు. దీంతో డీఎంహెచ్ఓ, బృందం పోలీసు,రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించి క్లినిక్, ఆసుపత్రులు నడుపుతే కఠినమైన చర్యలు ఉంటాయని డిఎంహెచ్ఓ రఘునాథ స్వామి హెచ్చరించారు.

## ప్రాణాంతకమైన పొగాకును నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### శామీర్‌పేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శ్రీకాంత్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 31) : ప్రాణాంతకమైన పొగాకును నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం శామీర్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ... గ్రామాలలో పొగాకు తినడము, తాగడంపై అవగాహన కల్పించాలన్నారు. పొగాకు తీసుకోవడంతో వచ్చే వ్యాధుల పట్ల వారికి క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. అనంతరం పొగాకును నిర్మూలించాలని వైద్యులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్వేత, సంగీత, రవీందర్ బాబు, సృజన, ఫెలిష్, రాకేష్, సిబ్బంది, పాల్గొన్నారు.

## వెంకటాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 31): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీని దేవాలయ ఆవరణలో శుక్రవారం లెక్కించారు. దేవాలయ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ సమక్షంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, ఇన్స్ పెక్టర్ ప్రణీత్ కుమార్ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగారూ.1,11,580/- ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్, నీరుడు లింగం, కట్ట శేఖర్, మాజీ సర్పంచ్ నీరుడి గీతా శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నీరుడి పెంటయ్య, నీరుడి వెంకటేష్, గడ్డి నరసింహ, అర్చకుడు వినయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### పొగాకు పరిశ్రమ జోక్యం నుండి

# పిల్లలను రక్షించాలి

మొదటిపేజీ తరువాయి...

పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ఉప్పల్ పీహెచ్‌సీ మీదుగా ఎక్స్ రోడ్ వైపు ర్యాలీని కొనసాగించారు. అనంతరం డాక్టర్: టి.రఘునాథ స్వామి నేతృత్వంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తమ జీవితాల్లో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించబోమని ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిచయస్తులను ప్రోత్సహిస్తామని మరియు పొగాకు ప్రభావాల నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వారు ప్రతిజ్ఞ చేశారు. ఉప్పల్ పీహెచ్‌సీలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ... పొగాకు మహమ్మారి అతి పెద్దది, అయినప్పటికీ నివారించదగినది, ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది, పొగాకు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ వ్యాధులకు మాత్రమే కాకుండా, పొగత్రాగని వ్యక్తులకు కూడా పొగతాగే ప్రమాదాన్ని కలిగిస్తుందని డిఎం హెచ్ ఓ పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలుగా, నిష్క్రమించడానికి ప్రయత్నిస్తున్న వారికి మద్దతు ఇవ్వాలి.ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువతకి పొగాకు వల్ల కలిగే నష్టాలను వివరించాలని అన్నారు. ఈ కార్యకారమంలో ఉప జిల్లా వైద్యఅధికారి డా. నార్యణ రావు ,ప్రోగ్రామ్ అధికారులు డా. సరస్వతి, డా. కౌశిక్, ఉప్పల్ వైద్య అధికారి డా. సౌందర్య లత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ స్ట్రాంగ్ రూం పరిశీలన

మొదటిపేజీ తరువాయి...



పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పూర్తి ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట్ల పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి కౌంటింగ్ సెంటర్లో సిసి కెమెరా, భారి కేడింగ్, కరెంటు ఇంటర్నెట్, మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల చిన్న చిన్న పనులను సైతం త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డి ఓ ఉపేందర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఫోటోలుః 01.3. హోలిమేరి కళాశాల్లోని ఎన్నికల కౌటింగ్ కేంద్రంను సందర్శించిన జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్.

# ఘనంగా అక్కన్న మాదన్నల శ్రీ విష్ణు, శ్రీ శివాలయాల బ్రహ్మోత్సవాలు...



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 31) :
అక్కన్న మాదన్నల శ్రీ విష్ణు, శ్రీ శివాలయాల బ్రహ్మోత్సవాలు ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడుచింతలపల్లి మండలం, ఉద్దమర్రిలోని అక్కన్న మాదన్న హయాంలో నిర్మించిన అతిపురాతన శ్రీ విష్ణు, శ్రీ శివాలయ దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాలను వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య ప్రారంభించారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ గోపూజ, విఘ్నేశ్వరపూజ, పూణ్యాహవానం, ధ్వజారోహణం, మండపారాధనం, నాదస్వర గోష్టి, స్వామి వార్లకు అభిషేకం, అలంకారము, హారతి, తీర్థప్రసాధ వితరన చేశారు. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిగరెట్ తాగితే ఆరోగ్య సమస్యలు



అవగాహన కల్పిస్తున్న అధికారులు.

బషీరాబాద్,మేజర్‌న్యూస్( మే 31):బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశ వర్కర్ లక్ష్మి ఆధ్వర్యంలో ధూమపానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిగరెట్లు తాగడం వల్ల ఊపిరితిత్తుల కణజాలం దెబ్బతింటుందని, దాని పనితీరును దెబ్బతీస్తుందని మరియు ఎంఫిసెమా, ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఓపిడి) వంటి వ్యాధులను అభివృద్ధి చేసే అవకాశాన్ని పెంచుతుందన్నారు.మానవ శరీరంలోని ప్రతి అవయవాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో మరియు సరిగ్గా పనిచేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఎందుకంటే ఇది సులభంగా శ్వాస పీల్చుకుంటుంది మరియు ఎక్కువ శ్రమ లేకుండా తన రోజువారీ పనులను నిర్వహిస్తుందని వారు తెలిపారు. సాధారణంగా, ఆరోగ్యవంతమైన వ్యక్తులకు వారి ఊపిరితిత్తుల వంటి వారి అవయవాల గురించి తరచుగా తెలియదు; ఈ ముఖ్యమైన అవయవాలకు హాని కలిగించడం వలన గణనీయమైన అనారోగ్యం మరియు మరణం కూడా సంభవించవచ్చు. కాబట్టి అమ్మకాలు తగ్గిస్తే తాగడం కూడా మానేసి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వారు అన్నారు.

# పోటీ పరీక్షల్లో నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



పోటీ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 31): జాతీయ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఏప్రిల్ నెలలో జరిగిన సెమ్స్ జాతీయ ఒలంపియాడ్ పోటీ పరీక్షా ఫలితాలు వెలువడగా పాఠశాలకు చెందిన పదో తరగతి కే.రాజు రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ తెలిపారు.

పదో తరగతి శివరాం, 9వ తరగతి సాయిశ్రీ, 8వ తరగతి రుచిత, 6వ తరగతి సాహితి, 5వ తరగతి దీపిక జోనల్ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలకు చెందిన చరణ్‌తేజ్, రాకేశ్, అజయ్ మంచి ఉత్తీర్ణత సాధించి గురుకుల కళాశాలకు ఎంపిక కావడంతో పాఠశాల వ్యవస్థాపకుడు వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. ఒలంపియాడ్ పోటీ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జూన్ నెలలో హైదరాబాద్‌లో అవార్డులతో సన్మాన కార్యక్రమం ఉంటుందని ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్




బషీరాబాద్, మేజర్ న్యూస్(మే 31): జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బషీరాబాద్ మండలం లోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు లేదా కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఉదయం 8 :00 నుండి 9:30 వరకు జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలియజేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఐక్యమత్యంతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లాలో వృత్తిపరమైన సంఘాల ఎన్నికలకు ప్రతిపాధనలు వచ్చాయి

● జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే31): జిల్లాలో వృత్తి పరమైన సంఘాల ఎన్నికలకు ప్రతిపాదనలు వచ్చినట్లు జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఎన్నికల ప్రతి పాదనలు అందాయని ఆయన తెలిపారు. ఇందు లో ఇందులో భాగంగా గొర్ల పెంపకం దారుల సహకార సంఘాలు (22), కల్లు గీత కార్మిక సంఘాలు (10), మత్స్య సహకార సంఘాలు (7) తో పాటు ఇతర ఒక సంఘాన్ని కలుపుకొని జిల్లాలో మొత్తము 40 సంఘాల ప్రతి పాదనలు వచ్చాయని ఆయన తెలిపారు. ఇట్టి సంఘాలకు ఎన్నికలు జరుపుటకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఆయన అన్నారు. షెడ్యూల్ ఎన్నికల ప్రకారం జూన్ 6 నుండి జూన్ 28 వరకు ఎన్నికల నిర్వహించనట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికలను అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె. చంద్రయ్య, సీనియర్ ఇన్స్పెక్టర్ ఏం.డి. అజ్మత్ పాషా, జూనియర్ ఇన్స్పెక్టర్ ఎస్. నాగ శివకుమారి లు పర్యవేక్షిస్తారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలి

● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 31): తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2తో దశాబ్ది సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను గత తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నెరవేర్చలేదని, ఉద్యమ ఆకాంక్షల నినాదాలు, నీళ్లు, నిధులు, నియామకాల అమలు జరగలేదని, విద్యార్థుల,యువకుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, యువకులే ఉద్యమాలు చేసి ఆత్మబలిధానాలు చేసుకున్నరన్నారు. పేపర్ లీకేజిలు, పరీక్షల నిర్వహణలో తప్పులు,విద్యార్థుల చదువులకు నిధులు ఇవ్వకపోవడం, ఖాళీగా ఉన్న, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులుభర్తీ చేయకపోవడం వలన విద్యార్థులు, యువకులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా సీమాంధ్ర పెట్టుబడి దారులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రంలో బడా నీటి ప్రాజెక్టుల నిర్మాణలు కట్టబెట్టి,వాటి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అవి కుంగిపోయి నేడు స్వరాష్ట్రంలో నీళ్ల కరువు ఏర్పడిందని, సీమాంధ్ర పెట్టుబడిదారులు తెలంగాణలో విద్యవ్యాపారం చేస్తున్న ఏనాడూ పట్టించుకున్న పాపన పోలేదని, ఉద్యమ సమయంలో కెసిఆర్ మాట్లాడిన మాటలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పొంతన లేకపోగా,ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీ చేస్తున్న కనీసం ఫీజులను నియంత్రించే చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు.అనేక విషయాల్లో బీఆర్ఎస్ విఫలం చెందిందని, నేడు పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పాలన ఉండాలని తెలంగాణలో ఉన్న విద్యార్థి ,యువత కోరుకుంటున్నారన్నారు. ఉద్యమ ఆకాంక్షల్లో ముఖ్యమైన నిధులు, నియామకాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేయకుండా, ప్రజలు మెచ్చే ప్రజా ప్రభుత్వంగా పని చేయాలని హితవు పలికారు. తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్బంగా విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తూ బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం, యూనివర్సిటీలకు అధిక ప్రాధాన్యత, నిరుద్యోగయువతకు ఉపాధి,జాబ్ క్యాలెండర్ ప్రకటించే దిశగా అడుగులు వేస్తూ జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే విధంగా, అమరవీరుల సాక్షిగా విద్యార్థి, యువతకు, సబ్బండ వర్గానికి భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మణికంఠ రెడ్డి ,పుట్ట లక్ష్మణ్ కోరారు.

## పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలి

● మండల వైద్యాధికారి మాధురి



ఆస్పత్రికి వచ్చిన రోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ మాధురి.

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మే 31): పొగాకు రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి మాధురి పేర్కొన్నారు. శుక్రవారం కుంతచర్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పొగాకు వాడటం ద్వారా అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని చెప్పారు. పొగాకు వాడకుండా ప్రతి గ్రామాలలో అవగాహన ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మౌనిక, నవీన్, యాదమ్మ,ఆసుపత్రికి వచ్చిన రోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజముద్ర లోగోలో చార్మినార్‌ను తొలగించొద్దు



ఎస్ఎం.గౌసన్, మైనారిటీ నాయకుడు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 31): చారిత్రాత్మకమైన చిహ్నమైన చార్మినార్‌ను తెలంగాణ రాజముద్ర లోగో నుంచి తొలగించొద్దని మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ గురించి గుర్తు చేసుకుంటే యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన చార్మినార్‌ను తలచుకోక తప్పదన్నారు. శతాబ్ధాలుగా హైదరాబాద్‌కు ప్రతిరూపంగా, గుర్తుగా చార్మినార్ కొనసాగుతుందన్నారు. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తెలుసు అన్నారు. హైదరాబాద్ గురించి ఎవరైనా తలచుకుంటే చార్మినార్‌ను గుర్తు చేసుకోక తప్పదన్నారు. ప్రభుత్వం చార్మినార్ చిహ్నాన్ని అధికారిక రాజముద్ర లోగోలో ఉంచాలని ఆయన కోరారు.

## లో వోల్టేజ్ విద్యుత్ సమస్య పరిష్కరించాలి

● రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేష్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 31): కుల్కచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ లో చాలా కుటుంబాలకు ఒకే ట్రాన్స్ఫారం ఉండడం వల్ల వోల్టేజ్ సమస్య ఏర్పడుతుంది మరొక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే లోవోల్టేజ్ సమస్య తగ్గుతుంది అన్ని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికారులకు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది కానీ లో వోల్టేజ్ సమస్య తీరడం లేదని ఇప్పటికైనా లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అందులో భాగంగా ఇండ్లలో టీవీలు, ఫ్యాన్లు, ఫ్రిడ్జు, పాడైపోతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. లేని పక్షాన విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## మూడు తలల బంగారు పాడేసుకున్న పోతురాజు లక్ష్మమ్మ



బషీరాబాద్,మేజర్‌న్యూస్(మే 31): బషీరాబాద్ మండలం పరిధి జీవన్గి గ్రామానికి చెందిన పోతురాజు లక్ష్మమ్మ శుక్రవారం ఉదయం 8 గంటలకు మల్కాపూర్ నుంచి జీవన్గికి బయలు దేరారు. మార్గమధ్యలో లక్ష్మమ్మ మూడు తులాల బంగారం పడిపోవడం జరిగింది. ఎవరికైనా దొరికితే కింది నంబర్ కి కాల్ చేయగలరు. ఇచ్చినవారికి 20వేల నగదు ఇవ్వబడును. ఫోన్ నెం:9346718475.

# ఫోన్ టాపింగ్ కేసులో కాంగ్రెస్ బిఆర్ఎస్ దోబూచులాట

★భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 31): కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణకు ఆదేశించాలని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.... కెసిఆర్ కన్ను సన్నల్లోనే ఫోన్ టాపింగ్ వ్యవహారం జరిగిందని ఈ కేసులో విస్తు పోయే విషయాలు బయటికి వస్తున్నాయని ప్రధాన నిందితులలో ఒకరైన డీసీపీ రాధా కిషన్ రావు రహస్యాలను కక్కేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సిబిఐ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి, రెండు కలిపి ఫోను టాపింగ్ కు పాల్పడ్డాయని కాంగ్రెస్ పార్టీతో భారత రాష్ట్ర సమితి లోపాయి కారి ఒప్పందంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి ఒకటే అనే విషయాన్ని తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజలకు అన్ని విషయాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కీలక సూత్రధారిగా ఉన్న తన కుమార్తె కవితను రక్షించుకునేందుకు కేసీఆర్ భారీ ప్రణాళిక వేసినట్లు రాధాకిషన్రావు బయట పెట్టారని ప్రభుత్వం పై అసంతృప్తితో బిజెపిలో చేరాలని భావించిన భారత రాష్ట్ర సమితి నేత పైలట్ రోహిత్ రెడ్డి తదితరుల ఫోనులు మొదట ట్యాప్ చేశారని అన్నారు. రోహిత్ రెడ్డి తో మాట్లాడిన మధ్యవర్తి నందు ఫోను ట్యాప చేసి ఈ వ్యవహారంలో భారతీయ జనతా పార్టీ అగ్రనేత బిఎల్ సంతోష్ పాత్ర ఉన్నదని కొత్త పాత్రను సృష్టించి బిజెపిని అబాసు పాలు చేయాలని కేసీఆర్ కృషి చేశారని ఆయన కృషి విఫలమైందనితెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ప్రదర్శించి కేసీఆర్ పై సిబిఐ దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేయాలని భారతీయ జనతా పార్టీ కొలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా అవురుపల్లి జడ్పిహెచ్ఎస్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం



మాడ్గుల, మేజర్న్యూస్ ( మే 31): మాడ్గుల మండలం అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 ఎస్సెస్సి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదపూజ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గౌని నర్సింహ్మాగౌడ్, గణేష్, మల్లేష్, కృష్ణయ్య, రఫీ, కరుణాకర్, ప్రశాంత్, రాజు, గోవర్ధన్, కరుణ, సరిత, యాదమ్మ, జంగమ్మ, నాగమ్మ, వంశీ, అంబాజీ, న ర్సింహ్మా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జి.పిలకు నిధులివ్వకుండ కార్యదర్శులపై భారం మోపడం సరికాదు

## – మాడ్గుల ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి



మాడ్గుల, మేజర్న్యూస్ (మే 31): గ్రామపంచాయతిలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో గ్రామాలలో ప్రజాసమస్యల పరిష్కారానికి, మౌళిక వసతుల కల్పనకు నిధులు లేక పంచాయతి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మాడ్గుల మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జి.పిలకు అందాల్సిన నిధులు నెలల తరబడి విడుదల కాకపోవడంతో స్థానికంగా ప్రజలు లేవనెత్తే సమస్యలు మొదలు తాగునీటి పైప్లైన్, బోర్ల మరమ్మత్తు, పారిశుద్ధ్యం తదితర పనుల నిర్వాహణకు పంచాయతి కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నట్లు పలువురు కార్యదర్శులు తనదృష్టికి తెచ్చారని ఆమె వివరించారు.మాడ్గుల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మాడ్గుల, నాగిల్ల ఎంపిటిసిలు పులికంటి లక్ష్మి, నారమ్మలతో కలిసి ఎంపిపి పద్మారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతిలలో సర్పంచ్లు, పాలకవర్గాలు చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు సైతం వారి పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నా నేటికి పెండింగ్లో ఉన్నాయని పలువురు సర్పంచ్లు వాపోతున్నట్లు ఆమె తెలిపారు. జి.పిల్లో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వాల ద్వారా నిధులు అందక పంచాయతి కార్యదర్శులు వారి వేతనాలను వెచ్చిస్తున్నట్లు ఎంపిపి వివరించారు. జూన్ 4తో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతిలకు నిధులు విడుదల చేసి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని కోరారు.


# మాల్లో పశు రవాణాపై చెక్ పోస్ట్ ఏర్పాటు

- బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి
- పశువులను కొనుగోలు చేసే వారు సర్టిఫికెట్ తప్పనిసరి : ఏ సి పి ,సిపి రాజు



యాచారం మేజర్ న్యూస్ ( మే 31): మండల పరిధిలో మాల్ లో బక్రీద్ సందర్భంగా పశు రవాణాపై చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఏసిపి, సిపి రాజ్ విలేకరులతో తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బక్రీద్ పండుగను ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా శాంతియుతంగా జరిగే విధంగా చూసుకోవాలని యాచారం పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఆవులు దూడలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పశువులను రవాణా చేసే తాగు నిర్ధాయిత ప్రామాణిక పత్రాలు ఉండాలని సూచించారు. ఎద్దులకు కనీసం 14 సంవత్సరాలు నిండి ఉండాలి. అది పశు సంవర్ధక వైద్యుడు సర్టిఫికెట్ పొంది ఉండాలని అన్నారు. చట్ట విరుద్ధంగా ఎంతటి వారైనా అతిక్రమిస్తే తగు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాచారం సీఐ శంకర్ కుమార్. ఎస్సై వెంకట్ నారాయణ. తదితరులు పాల్గొన్నా

# నేడు పలు ప్రాంతాలలో విద్యుత్కు అంతరాయం : ఏఈ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మే 31): నేడు ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉండటం వలన స్వల్ప వ్యవధిలో విద్యుత్ అంతరాయం జరగనున్నదని ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీనివాస్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ ప్రాంతంలో ఇబ్రహీంపట్నం ఫీడర్ పరిధిలో ఉన్న మహంకాళి నగర్, గాంధీనగర్, శ్రీ సాయి నగర్, గోకుల్ నగర్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జంగాల బస్తి, పాతబస్తీ, బీరప్ప టెంపుల్ ప్రాంతాలలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు కరెంటు లైను వైరుల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే పనులు , ఏబి స్విచ్ రిపేరు పనులు చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగనుంది అని అన్నారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, ప్రజలు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 31)ఆమనగల్ పట్టణంలోని శ్రీకాంత్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్ తల్లి పుష్పలత శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్పలత భౌతిక కయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు మృతురాలి భర్త .రఘునందన్ ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## - ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 31): ఇబ్రహీంపట్నం డివిజన్ లో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల క్రాంతి తరంగ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా లక్షల్లో ఫీజులు వసూలు చేయడం సరి కాదన్నారు. ఎల్కేజీ విద్యార్థికి లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు అనేక పత్రికల్లో చూసాం కాగా ప్రభుత్వం గానీ, విద్యాధికారులు గాని ఏ ఏ స్కూల్ లలో ఎంత ఫీజులు ఉండాలనేది బహిర్గతంగా ప్రకటించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫార్మ్ లు, టై బెల్టులు, పాఠశాలలు తెరవకముందుకే అమ్మడం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న విద్యాధికారులు ఇప్పటికైనా మేలుకొని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మల్లేష్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటాం : జాతీయ బీసి కమీషన్ సభ్యులు తల్లోజి ఆచారి



తలకొండపల్లి, మేజర్న్యూస్ (మే 31) : మల్లేష్ కుటుంబానికి బిజేపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి అన్నారు. మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కూరాకుల మల్లేష్ ఈ నెల 21వ తారీకు జంగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఆర్టీసి బస్సు ఢీకొని మృతి చెందడం జరిగింది. మల్లేష్ మృతి విషయం తెలుసుకొన్న జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి శుక్రవారం చౌదర్పల్లి గ్రామానికి చేరుకొని మృతుడు మల్లేష్ భార్య వరలక్ష్మిని పరామర్శించి మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన వంతు సహకారంగా 10వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి బీజేపీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు తిరుమణి రవి, నాయకులు బక్కి కుమార్, పాండు ప్రసాద్, నీలకంఠ పాండు, పెరుమళ్ళ రాజు, మహేష్, కుమార్, శ్రీకాంత్, మల్లేష్యాదవ్, సత్యం, గణేష్, శ్రీను, శ్రీశైలం, పెద్ద పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు వేసుకొని హామీలు ఇస్తారా!
# హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా..!

● అమలు కానీ ఆరు గ్యారెంటీలు ● 'గృహజ్యోతి'కి సవాలక్ష నిబంధనలు ● 'మహాలక్ష్మి'కి కొరకరాని కొర్రీలు. ● ఆఫీసులో చుట్టూ ప్రజలు తిరుగుతున్న ఎవరూ స్పందించడం లేదు ● సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ● రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 31): ఆరు గ్యారెంటీల హామీతో గొప్ప ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 15 లక్షల 2 వేల 64 (15,02,064) గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఉండగా, గృహ జ్యోతి ద్వారా లబ్ది పొందుతుంది కేవలం 2 లక్షల 19 లబ్ధిదారులు అని రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు లెక్కలు వేసుకొని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు ఇచ్చి ఇప్పుడు లెక్కలు వేసుకుంటారా అని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలకు ఆంక్షలు విధించారని 'గృహజ్యోతి'కి సవాలక్ష నిబంధనలు పెట్టారన్నారు. 'మహాలక్ష్మి'కి కొరకరాని కొర్రీలు.సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ప్రజలపై గౌరవం ఉంచి ప్రతి ఒక్క నిరుపేదకు కుటుంబానికి గృహ జ్యోతి పథకం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించి ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ 'గృహ జ్యోతి' పథకం అందించాలని డిమాండ్ చేశారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 30) : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మజీద్ పూర్ పరిధిలోని రాజీవ్ రహదారి పక్కన ప్రజ హోమ్స్ మెయిన్ గేట్ వద్ద ఒక మగ వ్యక్తి మృతి చెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే శామీర్‌పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 50 సంవత్సరాల వయసు ఉంటాడని, వ్యక్తి నలుపు రంగులో ఉన్నాడని తెలిపారు. మృతుడి ఒంటిపై నీలం రంగు షర్ట్, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు చెప్పారు. మృతుడి వివరాలు తెలిసిన వాళ్లు శామీర్‌పేట పోలీసులను సంప్రదించాలని తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురికి తరలించారు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి : డీఈ హనుమంతు



పాఠశాలలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న డిఈ.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 31)॰
అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయాలని డిఈ హనుమంతు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ పాఠశాల లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అ మ్మ ఆదర్శ పథకం కింద చేపట్టిన విద్యుత్ పరికరాలు, తాగునీటి, వసతి మరుగు దొడ్లకు మరమ్మతుల పనులు కొనసాగుతున్నా వివరాలు అడిగి తెలుసుకు న్నారు. పనులు వేగంగా పూర్తి చేయాలని నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలి బాధితుడు శ్రీనివాస్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 31)॰ ధరణి పోర్టల్‌ను ఆసరాగా తీసుకొని అధికారులు అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారని బాధితుడు శ్రీనివాస్ గౌడ్ ఆవేధన వ్యక్తం చేశారు. శుక్రవారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ.. మోమిన్పేట్ మండలం ఎన్కేపల్లి గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్ 87,94 లో 14 ఎకరాల భూమి ను గతంలో తము అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. అది నవాబ్‌ల భూమి అని ఆ భూమిలో కబ్జాలో ఉన్న రైతులను కూడా ఒప్పించడం జరిగిందన్నారు. స్థానిక సర్పంచ్‌తో కలిసి అగ్రిమెంట్ చేసుకున్న భూమికి ఫెన్సిగ్ కూడా వేయడం జరిగిందన్నారు. కాని కొంత మంది అక్రమంగా ఫేక్ డాక్యుమెంట్, ఫేక్ పట్టేదారు, ఆధార్ కార్డు సృష్టించిన వారికి తమ భూమిని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. కోర్టులో కేసు నడుస్తుండంగా 87 సర్వేనెంబర్ భూమి ను రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. తము ధరణి ఆప్షన్‌లో అబ్జెక్షన్ అప్లై చేస్తే కూడా అధికారులు రిజెక్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ భూమిపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

## విలువైన 9 సెల్ ఫోన్‌లు రికవరీ


● బాధితులకు సెల్‌ఫోన్‌లను అందజేసిన సీఐ నాగరాజు



ఫోన్‌లను బాధితులకు అందజేస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 31)॰ తమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసిన 9 మంది సెల్ ఫోన్ లను సిఈఐఆర్ నెంబర్ ద్వారా స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరిగిందని సీఐ నాగరాజు తెలిపారు. శుక్రవారం స్వాదీనం చేసుకున్న సెల్ ఫోన్‌లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకొని ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్ వివరాలను సిఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసి పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసిన 9 సెల్ ఫోన్‌లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ 09 సెల్ ఫోన్ ల విలువ సుమారు రూ. 2,05,000 వేలు ఉంటుందన్నారు. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న, దొంగలించబడిన బాధితులు సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకొని, పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని తెలిపారు.

## నేడు, రేపు నల్ల పోచమ్మ వార్షికోత్సవం



కోటపల్లి, మేజర్‌న్యూస్ (మే 31):కోటపల్లి మండల కేంద్రంలో నేడు రేపు రెండు రోజులపాటు శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ద్వితీయ వార్షికోత్సవం కలదని కమిటీ సభ్యులు వెంకటయ్య తెలిపారు. నేడు ఉదయం 8:30 అమ్మ వారి అభిషేకం, మధ్యాహ్నం 2 గంటలకు అన్నప్రాసనము, సాయంత్రం 6 సంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు అన్నా సాగర్, బుగ్గపురం, లింగంపల్లి భజన మండలి భజన కార్యక్రమం కలదు. ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు మధ్యాహ్నం రెండు గంటలకు అమ్మవారికి బోనాతో బోనాలతో నైవేద్యాన్ని సమర్పించడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే వార్షికోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగులు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## నేడు ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాండూరు ఏడీఈ ఆదినారాయణ




కోటపల్లి,మేజర్‌న్యూస్( మే 31): నేడు ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు పెద్దముల్ కోట్పల్లి నాగ సంబంధర్ బార్వాదు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తాండూరు ఏ డి ఈ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ వైర్ల మరమ్మతులు వైర్ల కింద చెట్లను నరికి వేయుట కొరకు శనివారం (నేడు )ఉదయం 7:00 గంటల నుంచి 11:00గంటల వరకు పెద్దేముల్, నాగసముందర్, కోటిపల్లి, బార్వాద్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తాండూర్ ఏడీఈ ఆదినారాయణ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

● కొనసాగుతున్న జాతర ● కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తుల రాక



కోత్లాపూర్ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు.

తాండూరు రూరల్ (మే 31)॰ భక్తుల కొంగు బంగారం కోల్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా రెండో శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల పరిధిలోని కొత్లాపూర్ శివారులో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు దేవాలయం ఉంది. నెల రోజుల పాటు జాతర కొనసాగుతుంది. కర్నాటక, మహారాష్ట్రతో పాటు తాండూరు చుట్టు పక్కల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక బోనంతో ఆలయం చుట్టు ప్రదక్షణ చేశారు. ఆ తర్వాత వేద్యం సమర్పించారు.



ప్రతి ఉద్యోగి నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తే

# మనసుకు సంతృప్తిని కలిగిస్తుంది

● జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ● పదవి విరమణ పొందిన జిల్లా అధికారులను సన్మానించిన కలెక్టర్ నారాయణ రెడ్డి



పదవి విరమణ పొందిన జిల్లా అధికారులను సన్మానిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే31):ప్రతి ఉద్యోగి నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తే మనసుకు సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవి విరమణ పొందిన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డి.సుధారాణి లకు జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ నారాయణ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగ సర్వీస్ లో అధికారులు నిజాయితీ, పారదర్శకతతో పని చేయాలన్నారు. వృత్తిరీత్యా సంతోషాన్ని మిగల్చాలి తప్పా.. తలవంచుకునే విధంగా అధికారులు ఉండకూడదని ఆయన హితవు పలికారు. పదవి విరమణ పొందిన అధికారులు తమ జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సంతోష జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. పదవి విరమణ పొందిన ఇద్దరు అధికారులు తమకు అప్ప చెప్పిన పనులను సమర్ధవంతంగా నిర్వహించారని కొనియాడారు.అనంతరం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డి.సుధారాణి లకు జిల్లా కలెక్టరు, అదనపు కలెక్టర్, జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు జ్ఞాపిక లు, పుష్ప గుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఎస్సీ డిఢబ్లుఓ మల్లేశం, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఇడీ బాబు మొజెస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,డివైఎస్ఓ హన్మంత్ రావు, డిబీసీ డబ్ల్యూఓ ఉపేందర్, జిల్లా ఆడిట్ అధికారి వీరభద్ర, డిడబ్ల్యుఓ జ్యోతి పద్మ, జిల్లా మత్స్య శాఖ అధికారి చరితా రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సురేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్

● విత్తనాల కొరత సృష్టించి బ్లాక్లో అమ్మితే సహించలేదు ● పరిగి ఏడిఏ లక్ష్మి కుమారి



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఏడిఏ లక్ష్మి కుమారి

పూడూరు మేజర్ న్యూస్ (మే 31): సీడ్స్ లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర కొనుగోలు చేయాలని ఏడీఏ లక్ష్మి కుమారి తెలిపారు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం విత్తనాల కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విత్తనాల కొరత సృష్టించి అధిక ధరకు విక్రయిస్తే సహించేది లేదన్నారు. బ్లాక్ లో విత్తనాలు కొన్న రైతులకు ప్రభుత్వం నుండి కాని అధికారుల నుండి కానీ ఎలాంటి సహాయం ఉండదని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించి కేసులో పాలు అయితే మిమ్మల్ని ఎవరు కాపాడలేరని అన్నారు. డబ్బులు సొమ్ము చేసుకోవడానికి నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దని విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు విత్తనాల బ్యాగులు భద్రపరచుకోవాలని తెలిపారు. అనంతరం ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. డీలర్స్ కచ్చితం గా రిజిస్టర్ , బిల్ బుక్ ప్రతి రోజు అప్ డేట్ చెయ్యాలని అన్నారు ఎవరైన చట్ట వ్యతిరేక కార్యక్రమములు ప్రోత్సహించిన లేక పాల్గొన్న పిడి యాక్ట్ కేసు బుక్ చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ తులసీరాం మాట్లాడుతూ.. రైతులు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే మాకు సమాచారం ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవోలు శిరీష, వర్ష, రాంబాబు, ఎలియాస్ గీత డీలర్లు శ్రీనివాస్ గుప్తా, కృష్ణ గుప్తా, భూపతి రెడ్డి ,రమేష్ గౌడ్ ,నరసింహారెడ్డి, నర్సింలు, వంశీ గుప్తా, సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ పనులు భేష్

● కేంద్ర బృందం పర్యటన ● చింతపట్లలో పచ్చదనం పరిశుభ్రత ● సెక్రెటరీ పనితీరుపై ప్రశంసలు

యాచారం మేజర్ న్యూస్ (మే 31): యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ, చింతపట్ల, నస్దిక్ సింగారం గ్రామాలలో కేంద్ర కమిటీ బృందం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. అవనింద్ర కుమార్,కిరణ్ చరణ్ పాండే,కిరణ్ ప్యాలి, హన్సల్ సూతర్, పంకజ్ రాణా ప్రోగ్రాం ఆఫీసర్లు, అమిత్ కుమార్,శివం లోహం అభివృద్ధి అధికారులు యాచారం అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, ఎంపీఓ ఉమారాణి, ఐకెపి ఎపిఓ లింగయ్య, ఆధ్వర్యంలో పర్యటించారు. గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి కేంద్ర బృందం ఆధ్వర్యంలో పండ్ల తోటలు తదితర ఎంఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా సాగుచేసిన పనులను పరిశీలించి రైతులు అచ్చున్న పర్వతాలు, బోజీ రెడ్డి లతో ముఖాముఖి జరిపించారు. కేంద్ర ప్రభుత్వం రుణాలు పనుల నుండి సబ్సిడీ ద్వారా పొందిన వ్యవసాయ రంగంలో అభివృద్ధి అంశాలపై విషయాలను అడిగి తెలుసుకున్నారు.

చింతపట్ల గ్రామంలో పర్యటించిన అధికారులు గ్రామంలోని ప్రధాన వీధిలో నాటిన మొక్కలు పెరిగి చెట్లుగా ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామ సెక్రెటరీ రవీందర్ రెడ్డి తన పనితీరుపై పరిశీలించగా పంచాయతీ రికార్డులను సక్రమంగా ఉన్నాయని అభినందించారు. గ్రామంలో నర్సరీలను ప్రకృతి వనరులు అద్భుతం గా ఉన్నాయని అభినందించారు. నజ్జిక సింగారంగ్రామంలో అమృత్సర్ సరోవర్ పనులు ఎంతో అద్భుతంగా జరిగాయని అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకమందు అధికారులు ఫోటో ది సంబంధిత గ్రామ సెక్రెటరీ మాజీ ప్రజాప్రతినిలను ప్రశంసించారు.



సిసి రోడ్డు నిర్మాణంలో నేమ్ ప్లేట్ పెట్టలేదని చిన్న విమర్శ చేశారు తప్ప మిగతావన్నీ ఎంతో అద్భుతంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ శివశంకర్ రెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్ కందుకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంతటి గ్రామంలో 190 కేజీల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

● బషీరాబాద్ ఎస్సై రమేష్ కుమార్



పోలీసులు స్వాదీనం చేసుకున్న నకిలీ పత్తి విత్తనాలు.

బషీరాబాద్,మేజర్‌న్యూస్( మే 31):
బషీరాబాద్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో శుక్రవారం ఉదయం విశ్వసనీయ సమాచారం మేరకు జైపాల్ రెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 50 కిలో ల నకిలీ విత్తనాలు దొరికినట్టు బషీరాబాద్ ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. జైపాల్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు దుద్యాల మండలం పల్లెగడ్డ గ్రామంలో ముకుంద రెడ్డి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 140 కిలోల పత్తి విత్తనాలు పట్టుబడినట్టు ఆయన వివరించారు. విత్తనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ కుమార్ పేర్కొన్నారు.

## విద్యావేత్త చుక్కా రామయ్యచే చిన్నారులకు అక్షరాభ్యాసం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 31): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలోని రామేశ్వర వీరాంజనేయస్వామి ఆలయాన్ని శుక్రవారం ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానికులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని జ్ఞానసరస్వతీ మందిరంలో చుక్కా రామయ్య చేతులమీదుగా 10మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత చిన్నారుల అక్షరాభ్యాసానికి దోహదం చేసేలా జ్ఞానసరస్వతీ మందిరాన్ని నిర్మించిన దాతలు కోర్వొలు లీలా లక్ష్మారెడ్డి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ గ్రీన్ రివల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధి రవీందర్‌రావు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్,స్థానికులు ప్రసున్న శర్మ, శ్రీరాములు, పర్వతాలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరాఫరాలో అంతరాయానికి వినియోగదారులంతా సహకరించాలి

– కందుకూరు విద్యుత్‌శాఖ ఏఈ రమేష్‌గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 31): కందుకూరు మండల పరిధిలోని ముచ్చర్ల 33కెవి ఉపకేంద్రంతో పాటు, మఖాన్ 11కెవి, దెబ్బడగూడ 11 కెవి ఫీడర్‌లలో శనివారం చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ కందుకూరు మండల ఏ.ఈ రమేష్‌గౌడ్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మఖాన్, దెబ్బడగూడ, మహమ్మద్‌నగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు, రైతులు, వర్తక, వాణిజ్యకేంద్రాల నిర్వాహకులు సహరించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఏ. రమేష్‌గౌడ్ విద్యుత్ సరఫరాలో అంతరాయ వివరాలను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.